విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



2024లో కుప్పంలో చంద్రబాబును ఓడిస్తాం

-సోనియాగాంధీని ఢీకొట్టిన ఘనత జగన్ దే: మంత్రి కాకాణి

విశాలాంధ్ర- మనుబోలు: 2024 సార్వత్రిక ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబుని ఓడిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన మనుబోలులో గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కు మనుబోలు వైసీపీ క్యాడర్ మేళ తాళాలు బాణా సంచా పూల వర్షం తో ఘనస్వాగతం పలికారు. మండల కేంద్రంలో నాయకులు పోటాపోటీగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి సత్తా చాటుకున్నారు. ముందుగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి 26లక్షల తో పిఏసిఎస్ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మనుబోలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గడపగడపకు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటా తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా ఒకవేళ అందకపోతే వారంలోపు అందేట్లు చేయడమే లక్ష్యంగా కొనసాగిస్తుందని తెలిపారు. ప్రతిపక్షాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని పుష్పచారం చేస్తున్నాయని రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి ఎలాంటిదోకాలేదని పేర్కొన్నారు చంద్రబాబును నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని విమర్శించారు 2024 ఎన్నికల్లో 175 సీట్లు వైఎస్ఆర్సిపి గెలుచుకోవడం ఖాయం అని అన్నారు. రాష్ట్రంలో ఇందిరాగాంధీ, సోనియాగాంధీ కుటుంబాన్ని డి కొట్టిన చరిత్ర జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆ కుటుంబాన్ని డి కొట్టిన జగన్మోహన్ రెడ్డికి చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఎంత అని ప్రశ్నించారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ మార్చి మార్చి డోలు వాయించుకోవాల్సిందేనని విమర్శించారు. రెండు దగ్గరల పోటీ చేసి ఓడిపోయిన పవన్ కళ్యాణ్ ఇడుపులపాయ లో హైవే వేస్తానని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ఒక్క మనుబోలు గ్రామంలోని సిమెంట్ రోడ్లు డ్రైన్లు చెరువులు మరమ్మతులు కోట్ల రూపాయల్లో అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. గతంలో మంత్రిగా వెలగపెట్టి నోళ్ళు నియోజకవర్గం చేసింది శూన్యమని విమర్శించారు. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిగా అభివృద్ధి సంక్షేమం అందిస్తు న్నారని పేర్కొన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంకల్ప యాత్రకు ఐదేళ్లు పూర్తి సందర్భంగా కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు .మంత్రి రాకతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ వజ్రమ్మ, జడ్పీటీసీ చిట్టమూరు అనితమ్మ , వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, మండల కన్వీనర్ బొమ్మి రెడ్డి హరి గోపాల్ రెడ్డి, చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, నెట్ కబ్ చైర్మెన్ దసరి భాస్కర్ గౌడ్, సొసైటీ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, బొమ్మిరెడ్డి మధురెడ్డి, ఎన్ కిరణ్ రెడ్డి ,సర్పంచ్ కంచి పద్మమ్మ, చాన్ భాష, వెంకటసుబ్బయ్య యాదవ్, గుండాల ఆదినారాయణ, నరేంద్ర మోహన్ నాయుడు గుంజి రమేష్, అధికారులు తాసిల్దార్ సుధీర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు విద్యుత్ ,ఇరిగేషన్, వెలుగు, ఎన్ఆర్ఈజేసి, అన్ని శాఖల అధికారులు, సీఐ పరమేశ్వరరావు, ఎస్సై ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు చిరమనలో కార్తీకమాస పౌర్ణమి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- అనుమసముద్రం పేట: ఏఎస్ పేట మండలం చిరమన గ్రామంలో వెలసిన శ్రీ కామాక్షి దేవి సమేత చంద్రమౌళీశ్వర స్వామి వారి శివాలయంలో ఈనెల 7వ తేదీ సోమవారం కార్తీక పౌర్ణమి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు కాటంరెడ్డి రవీంద్ర రెడ్డి సోదరులు తెలిపారు. పౌర్ణమి నాటి ఉదయం 9 గంటల నుంచి ఉభయ దాత రామిరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరము సాయంత్రం 6 గంటలకు శ్రీ కామాక్షి దేవి సమేత చంద్రమౌళీశ్వర స్వామి వారి పల్లకి సేవ ఉభయ దాత కర్నాటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో ఎంతో వైభవంగా కన్నుల పండుగగా నిర్వహిస్తారు. ఆలయ ప్రధాన అర్చకులు కుందుర్తి సురేష్ స్వామి, ఆధ్వర్యంలో శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అత్యంత పురాతనమైన ,మహిమాన్వితమైన శ్రీ కామాక్షి దేవి సమేత చంద్రమౌళీశ్వర స్వామి వారి పౌర్ణమి వేడుకల్లో పాల్గొని స్వామి అమ్మవార్ల కృప కటాక్షాలు పొందాలని ఆలయ నిర్వహకులు కోరారు.

రహదారి నిర్మాణం

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని బీజంపల్లి హరిజనవాడకు నూతన రహదారి తో పాటు మిర్చి నిర్మాణం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రైతు నాయకులు కాకు వెంకటయ్య స్థానిక ఎంపిటిసి కాకు విజయమ్మ మాట్లాడుతూ హరిజనవాడ నుంచి రహదారి తో పాటు బ్రిడ్జి లేకపోవడంతో ప్రాంతవాసులు అనేక కష్టాలు పడుతున్నారు వర్షాకాలం వచ్చిందంటే ఆ ప్రాంతంలోని చిన్న వాగు ఉప్పొంగి ప్రవహిస్తే అజనవాడకు ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి స్థానిక అధికార పార్టీ నాయకులతో పాటు అధికారులకు కూడా విన్నవించిన ఫలితం లేకపోవడంతో రైతు సంఘం దాతల సహకారంతో సుమారు లక్ష రూపాయలు వెచ్చించి రోడ్డుతో పాటు తాత్కాలికంగా బ్రిడ్జి కూడా నిర్మించామని వారి పేర్కొన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారితో పాటు శాశ్వత బ్రిడ్జి నిర్మించి ఆదుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఏళ్ల తరబడి నెరవేరని కలను స్థానిక సిపిఐ నాయకులు ఎంపీటీసీ తీర్చడంతో హర్షం వ్యక్తం చేశారు.

జగన్ ప్రజాసంకల్ప యాత్ర ఐదేళ్లు పూర్తి..

విశాలాంధ్ర- తోటపల్లిగూడూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర అనేది ఒక సువర్ణా ధ్యాయమని వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ పేర్కొన్నారు. ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి ఐదేళ్లు అయిన సందర్భంగా ఆదివారం తోటపల్లిగూడూరు మండలంలో వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత పడుతున్న కష్టాలకు ప్రధాన కారకుడు చంద్రబాబు అన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంకల్పించి ప్రజా సంకల్ప యాత్ర చేపట్టడం జరిగిందని శంకరయ్య గౌడ్ తెలిపారు. ఈ నేపథ్యంలో వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు తెలుసుకుని, అధికారంలోకి వచ్చాక అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుని, ఇచ్చిన హామీలకు కట్టుబడ్డ సీఎంగా జగన్ చరిత్ర సృష్టించారన్నారు. ఒక ముఖ్యమంత్రి ఇంతలా తపించిన దాఖలాలు ఇప్పటి వరకు రాష్ట్ర చరిత్రలో లేవని శంకరయ్య గౌడ్ పేర్కొన్నారు. అందుకే ప్రజలు 151 మంది ఎమ్మెల్యేలను గెలిపించారని ఆయన తెలిపారు. అన్ని ప్రాంతాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. కేక్ కట్ చేసి తమ ఉత్సాహాన్ని చాటుకొన్నారు. ఈ వేడుకల్లో జెడ్పిటీసి శేషమ్మ, జై గౌడ్ జిల్లా ఉద్యమం అధ్యక్షులు, ఏఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, మాజీ జెడ్పిటిసి చిరంజీవి గౌడ్, ఎంబీటీ సంధ్యారాణి, తిరుపతయ్య వైసీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మనుబోలు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన

విశాలాంధ్ర- మనుబోలు: పవర్ గ్రేట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా మనుబోలు మండలం బండేపల్లి గ్రామ ప్రాథమిక కళాశాల ఆవరణలోఆదివారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ కె. సుధాకర్ రావు పాల్గొన్నారు.ఈ సంధృంగా జనరల్ మేనేజర్ కె. సుధాకర్ రావు మాట్లాడుతూ, ప్రజలందరూ అవినీతిని నిర్మూలించడానికి తమ వంతు కృషి చెయ్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు పవర్ గ్రిడ్ ఉద్యోగులు వినోద్ నాయుడు పలువురు పాల్గొన్నారు.

పోలీసులకు సహకరిస్తే సత్వర న్యాయం: సీఐ

విశాలాంధ్ర- బిట్రగుంట: బిట్రగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో గతనెలలో జరిగిన రెండు దొంగతనాలకు సంబంధించి అల్లూరు మండలం మూర్తిరాజు సంఘం గ్రామానికి చెందిన పాతనేరస్తుడు గుత్తిభరత్ ను అరెస్టుచేసి అతని వద్ద నుండిలక్ష పదివేల రూపాయల విలువచేసే రెండుసెల్ ఫోన్లుఒకబంగారుచైను పదివేల రూపాయల నగదును స్వాధీనపరుచుకున్నట్లు కావలి సర్కిల్ఇన్స్పెక్టర్ రాజేష్ తెలిపారు. ఆదివారంబిట్రగుంటపోలీస్ స్టేషన్లో సబ్ఇన్స్పెక్టర్ చిన్న బలరామయ్యతోకలిసిఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత నెలలో కృష్ణాజిల్లాకు చెందిన కొందరు వ్యక్తులు రోడ్డు పక్కన వాహనాన్ని ఆపుకొని నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వారివద్ద నుండి రెండుసెల్ ఫోన్లు, ఏటీఎం కార్డులు, పదివేలరూపాయలు నగదు దొంగిలించారన్నారు. అలాగే బస్సులోప్రయాణి స్తున్న ఒకమహిళ వద్దనుండి పర్సులో ఉంచిన బంగారుచేనును దొంగి లించారన్నారన్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే బిట్రగుంటఎస్సై చాకచక్యంగా వ్యవహరించి పాతనేరస్తుడైన భరత్ నువిచారించగా నేరం అంగీకరించాడని మరో నేరస్తుడు పరారీలో ఉన్నాడన్నారు. ప్రజలు నేరాల విషయంలో పోలీసులతో సహకరిస్తేసత్వరన్యాయం జరుగు తుందని ఆయన తెలిపారు. సోమవారం బోగోలుమండలం తాటి చెట్ల పాలెం సముద్రతీర ప్రాంతంలోజరుగనున్నకార్తీక సోమవారం స్నానాలుచేసేటప్పుడు భక్తులుతగు జాగ్రత్తలు పాటించా లన్నా డు. వారి రక్షణకోసం అవసరమైన పోలీసుపహారా ఏర్పాటు చేస్తున్నా మనిఆయన తెలిపారు.

వైసీపీ శ్రేణులు సంబరాలు

విశాలాంధ్ర- కోవూరు: ఏపీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతి పక్ష ములో ఉన్నప్పుడు, ప్రజా సంకల్ప యాత్రచేపట్టి,5ఏళ్ళు పూర్తి అయినా సందర్భంగా కోవూరు నియోజకవర్గం లో ఆదివారం వైసీపీ శ్రేణులు, వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఫ్లెక్సీ లను ఏర్పాటు చేసి, అభినందనలు తెలిపారు. ప్రజా సంకల్పమే, ఏపీ ప్రజలకు మేలు చేసిందని తద్వారా, సీఎం జగన్ సంక్షేమ పథకం ములు చేపట్టి, రాష్ట్రాన్ని అన్ని రంగల్లో అభి వృద్ధి పథలో నడి పిస్తున్నారని, వైసీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వవ్యక్తం చేసి సంబరాలు జరుపు కొన్నారు. ఈ కార్యక్రమం లో డిఏబి చైర్మెన్ దొడ్డంరెడ్డి నిరంజన్ రెడ్డి, జడ్పీటీసీ శ్రీలత, వైస్ ఎంపీపీ శివుని నరసింహులు రెడ్డి ఎంపీపీ, పార్వతి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కందుకూరు: జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్రను చేపట్టి నేటికీ ఐదు వసంతాలు పూర్తయిన సందర్భంగా, స్థానిక వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి నేతృత్వంలో వైకాపా శ్రేణులు భారీ కేకు కట్ చేసి, జగన్మోహన్ రెడ్డి కార్య దీక్షను, పట్టుదలను, సేవా నిరతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ఈ దేశ చరిత్రలోనే ఒక సువర్ణ ఘట్టమని వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఇంటూరి మాధవ, షేక్ రఫీ, గంగిరెడ్డి, మండల అధికార ప్రతినిధి గంగవరపు వెంకట్రావు, సర్పంచ్ లు ఆవుల మాధవరావు, కుమ్మర బ్రహ్మయ్య, తానికొండ శీను, రావులకోల్లు బ్రహ్మానందం ,ముప్పవరపు కిషోర్, కామాక్షి నాయుడు, మల్లీ బోయిన శివకృష్ణ యాదవ్, మునగాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రగ్రహణం కారణంగా పెనుశిలలక్ష్మీనరసింహ స్వామి అలయం మూత

విశాలాంధ్ర- రాపూ రు: రాపూరు మండ లంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో వెలసిన యున్న శ్రీ పెనుశిలల క్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఈనెల 8వ తేది మంగళవారం రాహుగ్రస్త చంద్రగ్రహణం సంభవిస్తున్న కారణం గా శ్రీవారిఅల య తలుపులు మూతవేస్తామని మంగళ వారం మధ్యాహ్నం 2.38ని: నుండి సాయంత్ర 6.21నిమిషాల వరకు చంద్ర గ్రహణం వుంటుంది.ఈ కారణం గా మంగళవారం ఉదయం 6.40 నిమిషాలనుండి రాత్రి 7.20 నిమిషాల వరకు శ్రీవారి ఆలయ తలుపులు మూతవేస్తామని ఆలయ పాల కవర్గ చెర్మన్ చెన్ను.తిరుపాల్ రెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమిషన ర్, కార్యనిర్వహణ అధికారి జోల్లు వేంకట సుబ్బ య్య తెలిపారు.

ప్రమాదంలో గాయపడ్డ ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర -కందుకూరు : ప్రమాదంలో ఏఐటీయూసీ కందుకూరు నియోజక వర్గం కార్యదర్శి వై .ఆనందమోహన్ గాయ పడ్డారు. మండ లంలోని పలు కూరు గ్రామం నుంచి కందుకూ రుకు వస్తున్న సమయంలో అటుగా వస్తున్న టీవీఎస్ ఎక్సెల్ ఢీకొనటంతో ఆయన కాళ్లకు గాయా లయ్యాయి. దీంతో హుటాహుటిన కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. గాయపడిన విషయం తెలుసుకున్న సిపిఐ కందుకూరు కార్యదర్శి బి. సురేష్ బాబు ,కొండి కందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య ఆయను పరామర్శించారు.

సముద్ర స్నానాలకు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలి: సీఐ

విశాలాంధ్ర - కావలి : కార్తీక పౌర్ణమి సందర్భంగా సముద్ర స్నానాలకు వెళ్లే ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కావలి రూరల్ సిఐ ఎం.రాజేష్ తెలిపారు. కావలి రూరల్ పరిధిలోని కావలి రూరల్, బిట్రగుంట, అల్లూరు, దగదర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు కార్తీక పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజామున సముద్ర స్నానమునకు మోటార్ సైకిల్ పై వెళ్ళు వారు విధిగా హెల్మెట్ ధరించి, అతివేగంగా వెళ్లకుండా జాగ్రత్తగా ప్రయాణించవలెనన్నారు. సముద్ర స్నానం చేయు సమయంలో విలువైన వస్తువులు, ఆభరణములు జాగ్రత్తగా భద్రపరచుకొనవలెనని, సముద్ర స్నానం చేయు సమయంలో పిల్లలను సముద్రంలోకి వెళ్లకుండా, తప్పిపోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. సముద్ర స్నానం చేసే సమయంలో సముద్రం లోపలికి, లోతుకు వెళ్లకుండా స్నానం ముగించుకొని రావలెనన్నారు. దేవాలయంలో దర్శనమునకు వచ్చినప్పుడు జేబు దొంగలు, చైన్ స్నాచర్లు మీకు తెలియకుండా మీ చుట్టూ తిరుగుతూ ఉంటారని విలువైన వస్తువులను, ఆభరణములను భద్రపరచుకోవాలన్నారు. సముద్ర తీరం వద్ద పోలీస్ వారి బందోబస్తు ఏర్పాటు చేసి ఉంటుందని, ఎలాంటి ఇబ్బంది కలిగిన పోలీస్ వారి సహాయ, సహకారాలు తీసుకోవలసిందిగా ఆయన కోరారు.

ప్రజలు ఆందోళన పడాల్సిన పనిలేదు: సీఐ

విశాలాంధ్ర- ముత్తుకూరు: మండలంలో పిల్లలను ఎత్తుకొని వెళ్లే ముఠా సంచరిస్తున్నట్టు అలాంటి వదంతులు నమ్మవద్దని కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ వేమారెడ్డి తెలిపారు. నర్సీపట్నం సర్కిల్ పరిధిలోని ముత్తుకూరు, కృష్ణపట్నం, తోటపల్లి గూడూరు స్టేషన్ల పరిధిలో ఇప్పటికే అప్రమత్తం చేయడం జరిగిందని ఆయన ఆదివారం తెలిపారు. కొత్త వ్యక్తులు ఎవరైనా గ్రామాలలో సంచరిస్తున్నట్లయితే తమ దృష్టికి తీసుకుని వస్తే తక్షణం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. తమ పోలీసులు, మహిళ సంరక్షకులు ఇప్పటికే గస్తీ కాస్తున్నారని ఆయన తెలిపారు. ఎలాంటి ఆందోళన అపోహలు పడాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు, కృష్ణపట్నం స్టేషన్ల ఎస్సైలు శివకృష్ణారెడ్డి, అంజిరెడ్డిలో పాల్గొన్నారు.

సాయిబాబా మందిరంలో కార్తీక పూజలు.. అన్నదానం

విశాలాంధ్ర- కోవూరు: కార్తీక మాస శోభ పునస్కరించుకొని పడుగు పాడు లో వెలసి ఉన్న, సాయి బాబా మందిరం లో శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించి, భారీ అన్నదానం చేశారు. రామిరెడ్డి రామకృష్ణ రెడ్డి, సరోజమ్మలు జ్ఞాపకార్ధంగా, యుఎస్ఏలో ఉన్న మనవడు రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి, మౌనిక నిహారాలు దాత్రు త్వంలో బాబాకు, పూజలు, వేలాది మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. పూజారి వీరేంద్ర. సంప్రదాయ పద్దతిలో పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాద వినియోగాలను అందచేశారు. ఈ కార్యక్రమం రామిరెడ్డి భానుప్రకాష్ రెడ్డి, పద్మావతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రముఖ చౌక దుకాణం డీలర్, దయాకర్, రామిరెడ్డి రెడ్డి మల్లికార్జున రెడ్డి, కాటా రమేష్ రెడ్డి, కార్తీక్, విద్యా ధరణి, మోహిత్, నీలి శెట్టి ప్రసాద్, కృష్ణ, రమణయ్య, మహిళలు పాల్గొ న్నారు.

వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించొద్దు

విశాలాంధ్ర- సీతారాంపురం: వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మోటార్లను బిగించే పద్ధతిని విరమించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను జిల్లా రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు పి శ్రీరాములు, మూలివెంగయ్యలు డిమాండ్ చేశారు. ఆదివారం సీతారాంపురం మండలంలోని బసినేనీ పల్లి గ్రామంలో మండల రైతు మొదటి మహాసభలు అగ్నిగుండాల నాగూర్ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం మొత్తం వ్యవసాయం మీద ఆధారపడి ఉందని గత ఏడు సంవత్సరాలుగా కరువు ఏర్పడడంతో అధిక మంది బతుకుదెరువు కోసం వలస పోతున్నారని, ఉన్నవారు వ్యవసాయం చేసుకోవాలన్న ప్రభుత్వం నుండి తగిన సహకారం లభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతు న్నార న్నారు. కరువులో సైతం ప్రత్యామ్నాయ పంటలు పండే విధంగా ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. అధిక పెట్టుబడితో సజ్జ, జొన్న మొక్కజన్న వంటి పంటలు పండించినా వాటిని అమ్ముకోవాలంటే కొనే నాధుడే లేక తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి రైతన్నలకు ఏర్పడిందన్నారు. పంట కొనుగోలు కేంద్రాలు నామమాత్రంగా మాత్రమే ఉన్నాయని, మండలాన్ని కరువు నుండి శాశ్వతంగా రక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతు సంఘం మండల అధ్యక్షుడిగా నాగూర్ సాహెబ్, కార్యదర్శిగా చింతనబోయిన రత్తయ్య లతో పాటు 23 మంది సభ్యులతో కూడిన కమిటీని ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కాకు వెంకటయ్య, సిఐటియు నాయకులు కోడే రమణయ్య, డివిజన్ రైతు సంఘం నాయకులు నాగూర్ సాహెబ్, చింతనబోయిన రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు

విశాలాంధ్ర- కందుకూరు: ప్రభుత్వ నిబంధన ల ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరుగు తున్నాయని గృహ నిర్మాణ శాఖ డి ఈ నాగేశ్వర రావు తెలిపారు. ఆదివారం స్థానిక ఈ ఈ కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో 4 లేవుట్ లలో పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు జరుగు తున్నాయని చెప్పారు. ఈ పథకం లో భాగంగా కందుకూరు పట్టణంలో దాదాపుగా 3,350 మంది లబ్ధిదారులకు ఇళ్లస్థలాలను అందించారని వివరించారు. ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులు రెండు సంవత్సరాల లోపు ఇళ్లను నిర్మించుకోవాలని నిబంధనలు ఉన్నాయన్నారు. స్థలాలు పొందిన లబ్ధిదారులు స్వచ్ఛందంగా కాంట్రాక్టు ద్వారా ఇల్లు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చినట్లు వెల్లడించారు. సాంకేతికంగా ఫింత్ భీములు గ్రౌండ్ లెవెల్ లోనే నిర్మిస్తారని, నిబంధనలు కూడా అలాగే ఉన్నాయని తెలిపారు. ఫింత్ భీము పైన రెండున్నర అడుగు ఎత్తులో బేస్ మట్టం ఉంటుందని వెల్లడించారు. ఇటీవల దాదాపుగా వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పట్టణంలోని మహాదేవపురం లేఔట్ లో వర్షపు నీరు వచ్చి చేరిందని చెప్పారు. నూతనంగా ఏర్పాటు చేసిన లేఔట్ లో వర్షపు నీరు వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో వర్షపు నీరు లేఔట్ నిలిచిందన్నారు. త్వరలో లేవుట్ లో సిసి రోడ్లు , సైడ్ కాలవలు నిర్మించాలని కోరుతూ పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ తరుపున ప్రభుత్వానికి నివేదికలు పంపించినట్లు చెప్పారు. అయితే టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లల్లో అవినీతి జరుగుతుందని విమర్శిం చడం భావ్యం కాదన్నారు. ప్రభుత్వ నిబంధన అనుసరించే కాంట్రాక్టర్లు ఇళ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. మహాదేవపురం లేవుట్ పరిశీలన సమయంను అధికారుల దృష్టికి తీసుకొని వచ్చి ఉంటే దగ్గరుండి ఆయా లేఔట్ లో ఇళ్ల నిర్మాణాల స్థితిగతులను వివరించే వాళ్లమని తెలిపారు. జగనన్న ఇళ్ల నిర్మాణంలో స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి జోక్యం ఏమీ లేదని చెప్పారు. చిన్న చిన్న కాంట్రాక్టర్ ద్వారా జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మిస్తున్నట్లు తెలిపారు. రాజకీయంగా లబ్ధి పొందాలని జగనన్న కాలనీలో అవినీతి జరుగుతుందని మాట్లాడటం సమర్థనీయమం కాదని వెల్లడించారు. ఎప్పుడైనా, ఏ సమయంలైన జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణలను పరిశీలించాలనుకుంటే తమ దృష్టికి తీసుకుని వస్తే ఇళ్ల నిర్మాణాలపై ఉన్న సందేహాలను నివృత్తి చేస్తామని తెలిపారు.

ఇసుక కష్టాలు ఇంకెన్నాళ్లు!

- ఇసుక కోసం జగనన్న కాలనీ లబ్ధిదారులు ఆందోళన
- పనులు లేక కూలీలు ఇబ్బంది
- ఇసుక డంప్ చుట్టు ప్రదక్షిణలు
- రీచ్ లు ఉన్న ఇసుక కొరతే

విశాలాంధ్ర -కందుకూరు: ఇసుక లభ్యత లేక గృహ నిర్మాణ దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి కందుకూరులో నెలకొంది. గృహాలు నిర్మించుకోవాలని ఆశపడుతున్న గృహ నిర్మాణదారులకు ఇసుక కొరత ఆశలపై నీళ్లు చల్లింది. ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇసుక కొరతతో గృహ నిర్మాణ దారులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఇసుకను అందుబాటులోకి తీసుకొని రావాలని రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పాలసీ విధానంలో రాష్ట్ర వ్యాప్తంగా జేపీ వెంచర్ కు ఇసుక పాలసీని అప్పగించింది. దీంతో ఇసుక లభ్యత ఉన్న వాగులు, నదులలో ఇసుకను స్వీకరించి నియోజకవర్గం హెడ్ క్వార్టర్ నందు ఇసుక డంప్ లు ఏర్పాటు చేసింది. ఇసుక డంప్ ఏర్పాటుతో కొంతమేర ఇసుక కొరత తగ్గింది. ఇసుక ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ అవసరాలు రిత్యా గృహ నిర్మాణదారులు, ప్రజలు కొనుగోలు చేయవల్సిన పరిస్థితి ఏర్పడింది. కందుకూరు పట్టణంలోని మార్కెట్ యాడ్ నందు ఇసుక డంప్ ఏర్పాటు చేసింది. ఇసుక డంప్ ద్వారా గృహ నిర్మాణదారులు ఇసుకను కొనుగోలు చేస్తూ ఉన్నారు. ఇటీవలే జెపి వెంచర్ నుంచి పలు సంస్థలు సబ్ కాంట్రాక్టు తీసుకున్నాయి. దీంతో జేపీ వెంచర్ డంప్ చేసిన ఇసుకను పూర్తిగా విక్రయించింది . సబ్ కాంట్రాక్ట్ తీసుకున్న కేకేఆర్ సమస్త కందుకూరు పట్టణంలోని మార్కెట్ యాడ్ లో ఏర్పాటు చేసిన ఇసుక డంప్ కు ఇసుకను తరలించడంలో మీనమేశాలు లెక్కిస్తుడటంతో ఇసుక కొరత భారీగా ఏర్పడింది. ఇప్పటికే జగనన్న కాలనీలో గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇసుక అందుబాటు లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గృహ నిర్మాణాలు నిలిచి పోతున్నాయి. వర్షాల కారణంగా పనులు లేక ఆర్థిక ఇబ్బందులతో కృంగిపోతున్న కూలీలకు ఇసుక కొరత మరింతగా ఆందోళన గురిచేస్తోంది. గృహాలు నిర్మించుకుంటున్న గృహ నిర్మాణదారులు, జగనన్న లబ్ధిదారులు ఇసుక కోసం ఇసుక డంప్ చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు.

రీచ్ లు ఉన్నా కొరతే

కందుకూరు మండలంలో పాలేరు, మన్నేరు వాగులు ఉన్నాయి. విక్కిరాల పేట, పందలపాడు,వెంకన్నపాలెం ,మాచవరం ,పాలూరు- దొండ పాడు గ్రామాలలో ఇసుక లభ్యత ఉన్నది. అయితే ప్రభుత్వం ఆయా గ్రామాల్లో ఇసుక రీచ్ లో ఏర్పాటు చేయటానికి ప్రయత్నించిన సఫలీకృతం కాలేదు. చుట్టుపక్కల గ్రామాలు సైతం ఇసుక తీసుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ఉంది.

పరిపాలనకు..సంక్షేమానికి పెద్దదిక్కు జగనన్న: వైసీపీ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: జగనన్న నాడు నేడును స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణా ప్రభుత్వం మనఊరు-మనబడి కార్యక్రమాన్ని అమలులోకి తీసుకొని వచ్చిందని, జగనన్న దిశ చట్టాన్ని స్ఫూర్తిగా తీసుకొని మహారాష్ట్ర ప్రభుత్వం శక్తి చట్టాన్ని తెచ్చిందని, జగనన్న ఇంటింటికీ రేషన్ డెలివరీ పద్ధతిని ఆమ్ఆద్మీ పార్టీ ఢిల్లీలో తీసుకొచ్చిందని, పంజాబ్ లో కూడా అదేఅమలు చేస్తామందని వీటితో పాటు కర్ణాటక, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు కూడా అమలుచేస్తామని చెప్పాయని వలేటివారిపాలెం వైసీపీ సీనియర్ నాయకులు కట్టా హనుమంతురావు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీ.యం జగనన్న వాలంటీర్ వ్యవస్థ ను స్ఫూర్తిగా తీసుకొని కేరళ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. జగనన్న అమ్మఒడి నుంచి స్ఫూర్తి పొంది తమిళనాడు ప్రభుత్వం వారి రాష్ట్రంలో కూడా పాక్షికంగా అమలుచేస్తోందని, జగనన్న ఏర్పాటు చేసిన రైతుభరోసా కేంద్రాల తరహాలోనే కేరళలో నూ ఆర్బీకేలను ఏర్పాటు చేసేందుకు ఆ రాష్ట్రప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఈ మేరకు ఆర్బీకేల పనితీరు పై అధ్యయనం చేసేందుకు కేరళ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల కమిటీ పనితీరును పరిశీలించింది. ఏపీలో అమలవుతున్న ద్విభాషా పాఠ్యపుస్తకాలను మహారాష్ట్ర ప్రభుత్వం అనుస రించడానికి సిద్ధమైందని తెలిపారు. వచ్చే ఏడాది నుంచి ద్విభాషాపాఠ్యపుస్తకాలను తమ రాష్ట్రం లో పాఠశాల పిల్లలకు పంపిణీ చేయనున్నట్లు మహారాష్ట్ర విద్యాశాఖామంత్రి వర్ష గైక్వాడ్ ఇటీవల ప్రకటించారన్నారు. ఇక తాజాగా మూగజీవాల ఆరోగ్యసంరక్షణలో ఆంధ్రప్రదేశ్ మోడల్ ను అనుసరిస్తూ పశుసంచార వైద్యసేవ రథాలను ఏర్పాటు చేసే విదంగా మహారాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి 108 సర్వీసులు ఏలా ఉపయోగపడిందో అదే తరహాలో ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తి గా నిలిచింది. నాడు జగనన్న పాలనలో కూడా అటు సంక్షేమం ఇటు పరిపాలన విధానం దేశంలోని ఇతరరాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయన్నారు.

స్థానిక పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి: డివైఎఫ్ఐ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ 42వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నెల్లూరు నగరంలో పలుచోట్ల జెండా ఆవిష్కరణలు చేసి అనంతరం కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ డివైఎఫ్ఐ ఏర్పడి 42 సంవత్సరాల గడిచాయని అప్పటినుండి ఇప్పటివరకు యువజన సమస్య మీద పోరాడే ఏకైక సంఘం డివైఎఫ్ఐ అని ఉద్ఘాటించారు. నెల్లూరు నగరంలో మతోన్మాదానికి ,రౌడీయిజానికి, స్కిల్ గేమ్స్ వ్యతిరేకంగా డివైఎఫ్ఐ ఎన్నో సమరశీల పోరాటం నిర్వహించిందని తెలియజేశారు అంతే కాకుండా జిల్లాలో నిరుద్యోగం తగ్గాలంటే కృష్ణపట్నం పోర్టు ఏర్పాటు కావాలని డివైఎఫ్ఐ అనేక పోరాటాలు నిర్వహించింది ఈ పోరాటం ఫలితంగా కృష్ణపట్నం పోర్టు, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు ఏర్పడినాయని అయితే స్థానికులకు ఉద్యోగాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాల వారికి తక్కువ వేతనం ఇచ్చి పని చేయించు కుంటున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక పరిశ్రమలు స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు కల్పించే జీవో తీసుకొచ్చారని ఈ జీవో పేపర్లకు పరిమితం అయిందని అన్నారు నెల్లూరు నగరంలో రోడ్ల సమస్య, దోమల సమస్య ,ట్రాఫిక్ సమస్య అధికంగా ఉన్నదని వీటిని పరిష్కరించడంలో నగర మున్సిపాలిటీ అధికారులు గాని స్థానిక ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వీటన్నిటి పైన యువత పనిచేయాలని యువత ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని స్థానిక సమస్యల పైన అధికారులును రాజకీయ నాయకులను నిలదీయాలని సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కుమార్ నగర నాయకులు శేఖర్, మహేష్ రమణయ్య, నాని ,సునీల్ మాజీ నాయకులు సుబ్బు ,ఆర్ శ్రీనివాసులు, నక్క వెంకటేశ్వర్లు, మూలం ప్రసాద్ పాల్గొన్నారు.

జనసేన నాయకుల పర్యటన

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని ఉస్మాన్ సాహెబ్ పేట, బాలాజీ నగర్ , ఏసీ స్తూపం, రామ్ నగర్ పరిసర ప్రాంతాల్లో జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు ఆధ్వర్యంలో పలువురు నేతలు పర్యటించారు. పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యను వారు గుర్తించారు. ఈ సందర్భంగా జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో బాలాజీ నగర్, ఏసీ నగర్, స్టానోస్ పేట ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చెత్త పన్ను, ఆ పన్ను, ఈ పన్ను అంటూ ప్రజల దగ్గర నుండి కోట్లు వసూలు చేస్తున్న ఈ ప్రభుత్వం దానికి అనుగుణంగా పనులు మాత్రం చేయట్లేదన్నారు. ఎక్కడ చూసినా మురుగు చేరుకుంటోందని తద్వారా ప్రజలు విషజ్వరాలు పాలవుతున్నారన్నారు. శాసనసభ్యులు అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బల ప్రదర్శనలు, కార్తీక దీపోత్సవాలు చేసుకుంటున్నారని విమర్శించారు. మొన్న కురిసిన వర్షాలకు వచ్చిన జ్వరాల వల్ల పేషెంట్లతో ప్రభుత్వ ఆసుపత్రి మొత్తం నిండిపోయిందన్నారు. ఇకనైనా మేల్కొని కనీసం రోడ్ల పక్కన ఉన్న డ్రైనేజీల్లో పూడిక తీసి మురుగు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణ రెడ్డి , జిల్లా కార్యదర్శి షేక్ అలియా నగర కార్యదర్శులు శ్రీపతి రాము , దాసరి మాధురి , కొల్లు కళ్యాణ్ , రమేష్ రాజు , షేక్ సాయిబాబా నగర డివిజన్ ఇంచార్జిలు దాసరి రమణ, శనివారపు అజయ్, వినయ్ కుమార్, పృథ్వి అలేఖ్ , అక్కిశెట్టి శ్రీధర్, కొలిపాక ప్రసాద్ జనసేన నాయకులూ , సుబ్బు, చిన్ని పృథ్వి, పాల్గొన్నారు.

శాంతి భద్రతకు భంగం కలిగిస్తే ఉపేక్షించేదిలేదు: ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ఎస్పీ విజయ రావు హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు పోలీసు అధికారులు కౌన్సెలింగ్ నిర్వహిం చారు. రౌడీ కేడిల కదలికలపై పటిష్ట నిఘా పెట్టామని సమాజంలో ప్రతి ఒక్క రూ చట్టాలకు లోబడి నడుచుకోవాలని పోలీసు అధికారులు తెలిపారు. రౌడీ షీటర్లు, పాత నేరస్తుల కదలికలు, వారి కార్యాకలపాలను అడుగడునా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నా మన్నారు. రౌడీ షీటర్లు తమ నేర జీవితానికి ముగింపు పలకాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించడం, అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగించాలనే ఆలోచనలను, చేసే చర్యలను తక్షణమే ఉప సంహరించుకోవాలని హెచ్చరించారు. నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన ప్రణాళి కలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, బీట్లు పటిష్టంగా అమలు పరచాలని ఆదేశిం చారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసులందరూ విధులు నిర్వహిస్తున్నామన్నారు. నేరాలకు పాల్పడి జీవితా లను సర్వనాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. వారివారి ప్రాంతాలలో ఏదైనా అల్లర్లు, గొడవలు జరిగితే వెంటనే సమాచారాన్ని డయల్ 100 కి గానీ, దగ్గరలోని పోలీస్ పోలీస్ స్టేషన్ వారి దృష్టికి గానీ తీసుకురావాలని సూచించారు.

స్పందన వేదికను సద్వినియోగం చేసుకోండి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ హరిత ఆకాంక్షించారు. సోమవారం కార్యా లయంలో జరిగే స్పందన వేదికలో సమస్యల పరిష్కారం కోసం 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమంలో భాగంగా ఉదయం 9:30 నుంచి 10:30 వరకు 0861-2355678 నెంబరుకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని, అనంతరం కార్యాలయంలో కమిషనర్ ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.

సిఐటియు మండల మహాసభ

విశాలాంధ్ర- కలిగిరి: కలిగిరి మండలంలో అంగనవాడి, ఆశ, పంచాయితీ, ఫీల్డ్ అసిస్టెంట్ వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులతో కలిగిరి లోని హైస్కూల్లో సిఐటియు ఆధ్వర్యంలో కలిగిరి మండల మహాసభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే. పెంచల నరసయ్య, సిఐటియు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ స్కీం వర్కర్స్, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, పార్ట్ టైం కార్మికులు కు కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నామన్నారు. కార్మిక చట్టాలను మార్పులు చేసి కార్మికుల హక్కులను హరించే విధంగా ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయని, వీటికి వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలన్నారు. స్కీం వర్కర్స్ అయిన ఆశ, అంగన్‌వాడి, వీఆర్‌పి, పంచాయతీ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లుకు, వివిధ రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీ, ఆశ, వీఆర్‌ఏలు, పంచాయతీ కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఐటియు మండల కమిటీని ఏకగ్రీవంగా 11 మందితో ఎన్నుకున్నారు. నూతన కమిటీలో దువ్వూరి మేరి, మండల కార్యదర్శి. కత్తి మంజుల అధ్యక్షురాలు, కమిటీ సభ్యులు ఎస్.కె గౌసియా, కే. స్వరూప, యు. మంజుల, వి. ధనలక్ష్మి, సీతాదేవి, నాగరాజు, మహేశ్వరమ్మ, మస్తాన్ రెడ్డిను ఎన్నుకున్నారు.

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్లు పూర్తి

విశాలాంధ్ర- రాపూరు: ప్రతి పక్షం లో వున్నప్పుడు రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కష్టాలను తెలుసు కునేందుకు ప్రారంభించిన ప్రజా సంకల్ప యాత్రకు ఆదివారం ఐదేళ్లు పూర్తి కావడంతో స్థానిక వైసిపి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వెంకటగిరి శాసన సభ్యులు ఆనం రామనారాయణరెడ్డి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్‌చేసి తినిపించి పంచిపెట్టారు. వీరితో పా టు ఎంపిపి చెన్ను బాలకృష్ణారెడ్డి, రాపూరు మెజర్ పంచాయతీ సర్పంచ్ భూపతి జయమ్మవైస్ సర్పంచ్ పట్టాభి రామిరెడ్డి, మండల వైసిపి నాయకులు నల్లవల్ల వేంకటరమణారెడ్డి, కో అప్షన్ సభ్యులు సయ్యద్ సయాద్, డాక్టర్ ఖాదర్ భాషా, కయ్యూరి మొరళీ మోహన్ రెడ్డి, మూరంరెడ్డి మధుసూదన్ రెడ్డి, బోమ్మిరెడ్డి రమణా రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాతంగి కృష్ణకు పరామర్శ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇటీవల కాలంలో వైసీపీ నేతల దాడికి గురై ఇంట్లో విశ్రాంతి తీసుకుం టున్న రాష్ట్ర టీడీపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణను ఆదివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్చార్జ్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డిలు బుజబుజ నెల్లూరు లోని మాతంగి కృష్ణ నివాసంలో వారిని పరామర్శించారు. మాతంగి కృష్ణా ను తన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. మాతంగి కృష్ణ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఎల్లప్పుడూ టీడీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారితోపాటు జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, సూరాబత్తిన రవీంద్ర, బాలకృష్ణ యాదవ్, బాల సిద్ధయ్య ఉన్నారు.

వైయస్ఆర్ విగ్రహానికి నివాళులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్లు అవుతున్న సందర్భంగా వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని వైయస్ రాజ శేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువ జన సంఘ నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ ప్రజా రంజకంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జిగ జయకృష్ణారెడ్డి, కిషన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభించి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా నాటి పాదయాత్ర స్ఫూర్తితో ప్రస్తుత జగనన్న సుపరిపాలనను అభినందిస్తూ రాపూరు,సైదాపురం మండల కేంద్రాల్లో విజయ సంకల్ప స్తూపం వద్ద ఆనం రామనారాయణరెడ్డి, స్థానిక వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ మంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామ నారాయణ రెడ్డి కేక్ కట్ చేసి జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో.. వెయ్యి కిలో మీటర్ల విజయ సంకల్ప స్తూపం జ్ఞాపికగా నాడు సైదాపురం లో నిర్మించిన స్థూపం వద్ద నిర్వహించిన ప్రత్యేక సంబరాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట వైసీపీ పట్టభద్రుల నియోజక వర్గం అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు నాయకులు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

గోవిందయ్య గౌడ్ ను పరామర్శించిన గౌడ ఉద్యోగుల సంఘం నేతలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లాలో గౌడ్ సంఘాన్ని, గౌడ్ హాస్టల్ ఏర్పాటు చేసి ఎందరో గౌడ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రముఖులలో ఒకరైన కోసూరు గోవిందయ్య గౌడ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారు త్వరగా కోవాలని కోరుకుంటూ గౌడ ఎంప్లాయిస్ యూనియన్ నాయకు లైన దద్దోలు రమణయ్య , తుళ్లూరు మల్లికార్జున గౌడ్ , సుధాకర్ గౌడ్ , దద్దోలు చక్రపాణి గౌడ్ , తుళ్లూరు అంకయ్య గౌడ్ , జడపల్లి రాజారావు గౌడ్, పరామర్శించారు. గోవిందయ్య గౌడ్ కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఆకాశ దీపారాధనలో నుడా చైర్మన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పప్పులవీధిలోని సిద్ది వీఘ్నేశ్వ రాలయంలో కార్తీక మాసం లో అతి ముఖ్యమైన రోజు చిలుక ద్వాదశి తులసి దామో దర స్వామి వార్ల కళ్యాణం జరిగినరోజు అయి నందున ప్రతినిత్యం వెలిగిస్తున్న ఆకాశ దీపాలతో పాటు అష్టోత్తర శత దీపాలు వెలిగించారు.నుడా చైర్మెన్, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్ దంపతులు విచ్చేసి ఆకాశ దీపారాధన లో పాల్గొని ఆకాశ దీపాలు వెలిగించారు. ఈ సిద్ది వీఘ్నేశ్వరాలయం చైర్మన్ బయ్యా ప్రసాద్, పాండురంగ అన్నదాన సమాజం అధ్యక్షులు మెంటా నరసింహా రావు, ఉపాధ్య క్షులు పాదర్తి బాలాజి, ఆలయం మెంబర్ టంగుటూరు సురేష్ బాబు ,వెల్లంపల్లి సురేష్ పాల్గొన్నారు.

బోయలను ఎస్టి జాబితాలో చేర్చొద్దు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బోయలను ఎస్టీల జాబితాలో చేర్చొ ద్దంటూ ల్లూరు కలెక్టరేట్ ఎదుట సోమవారం జరిగే మహా ధర్నాకు యానాది గిరిజన ఉద్యోగుల సంఘం సంఘీభావం, మద్దతు తెలిపారు. నెల్లూరులోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్ లో ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించిన యానాది గిరిజన ఉద్యోగుల సంఘం బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ నవంబర్ 7 వ తేదీన నెల్లూరులోని కలెక్టరేట్ ఎదుట జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. భోయలను ఎస్టి జాబితాలో చేర్చే విషయమై ఏర్పాటు చేసిన శ్యామల ఆనందకుమార్ ఏక సభ్య కమిషన్ ను, దీనిపై విడుదల చేసిన జిఓ నంబర్ 52 రద్దు చేయాలని కోరారు. నవంబర్ 7 వ తేదీ నెల్లూరులోని కలెక్టరేట్ వద్ద జరిగే మహా ధర్నాలో గిరిజనులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరడమైనది. మహా ధర్నాకు ముందు నెల్లూరులోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్ నుంచి గాంధీ బొమ్మ, విఆర్ సి మీదుగా కలెక్టరేట్ వరకూ జరిగే ర్యాలీని కూడా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు చేవూరు సుబ్బారావు, జిల్లా అధ్యక్షులు బూదూరు కేశవరామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మలికి చెంచయ్య,శ్రీమంతుల మురళీ, ఆడిపూడి చిట్టిబాబు, యాత్రాసి మురళీ, తలపల శేఖరయ్య, చౌటూరు కృష్ణయ్య, పంతగిరి శ్రీకాంత్, చలంచర్ల యోగీశ్వర్, యాటగిరి రవికుమార్, మానికల రవీంద్ర పాల్గొన్నారు.

ఆత్మీయ 'కవి'సమ్మేళనం

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డి పాలెం: కార్తీక పున్నమి పుర స్కరించుకొని కనిగిరి జలాశయంలో పెన్నా రచయితలు సంఘం, నెల్లూరు రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీ య కవిసమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భం గా పెన్నా రచయితల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు సుభద్రాదేవి, అవ్వారు శ్రీధర్ బాబు మాట్లాడుతూ సమాజంలో మార్పు కవిత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. అదేవిధంగా నెల్లూరు రచయితల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.జయప్రకాష్,పాతూరి అన్నపూర్ణ మాట్లాడుతూ తెలుగు సాహితీ మధురిమలను పిల్లలకం దించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు. ప్రముఖ కవి, రచయిత కోరిశేపాటి బాలకృష్ణారెడ్డి రచించిన "అక్షర ప్రస్థానం" పుస్తకాన్ని ఆవిష్క రించారు. ప్రకృతి ఒడిలో కొలువుదీరిన కవులందరూ తమ కవిత్వాలను, గళాలను, గానాలను వినిపించారు. ఈ కార్యక్రమంలో కవులు మాటేటి రత్నప్రసాద్, గండికోట సుధీర్ కుమార్, చీమకుర్తి వెంకటేశ్వరరావు, ఇంద్రగంటి మధుసూదన శర్మ, జంజం కోదండరామయ్య, లక్ష్మణ రాజు, శాంతి కృష్ణ, శశికళ పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండలం నరసింహ కొండలో వెలసిన వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి వారి దేవ స్థానంలో ఆదివారం పవిత్రోత్సవాలు చివరి రోజు అయిన నాల్గవ రోజు ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు ఆధ్వర్యంలో వేదపండితులచే వైభవం గా జరిగాయి. ఇందులో భాగంగా విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, మహా పూర్ణాహుతి, అగ్నిప్రణ యం, ఉక్తహోమం, అక్షతారోపణ, నీరాజనం, సర్వగాయత్రి హోమం, కుంభారాధన నివేదన , తీర్థ ప్రసాద వినియోగం, నీరాజనం కార్యక్రమాలు శాస్త్రో క్తముగా వేదపండితులు మంత్రో చ్చారణల మధ్య ఘనంగా జరిగాయి. ఉభయ కర్తలుగా కాకాణి నరహరి రెడ్డి, విజయగౌరి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ సహాయక కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి , ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి , కార్యనిర్వ హణాధికారి వి. గిరికృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు అల్లూరు దినేష్ కుమార్, నెట్టం రఘు రామయ్య, పాముూరు మల్లికార్జున రెడ్డి, రాపురు అంజయ్య, మడపాకుల జయమ్మ, సుంకర మస్తానమ్మ, వినుకోటి ప్రసన్న లక్ష్మి , ఇండ్ల లక్ష్మమ్మ, అర్చక సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

వికాస్ ఆరోగ్య దీపిక మందుల పంపిణీ

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు:వికాస్ ప్రజా హిత సేవా సమితి ఆధ్వ ర్యంలో ప్రవేశ పెట్టిన వికాస్ ఆరోగ్య దీపిక పథకం కింద ఉచితంగా పేదలకు బాలాజీ నగర్ లోని వికాస్ ప్రజాహిత సేవాసమితి కార్యాలయం(వికాస్ హై స్కూల్) లో ఆదివారం మందులు పంపిణీ చేశారు. 10 వ విడతగా జరిగిన ఈ కార్యక్రమంలో వికాస్ ఆరోగ్య దీపికకు చేయూత నందించిన దాత లు సన్నపురెడ్డి కృష్ణా రెడ్డి జ్ఞాప కార్థం వారి సతీమణి సన్నపురెడ్డి సుకన్య, ఐతినేని వెంకట శ్రీనివాస రావు,పద్మావతి, చిల్లూరి వెంకట సురేంద్ర యాదవ్, కళావతి ముఖ్య అతిథిగా విచ్చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం వికాస్ ప్రజాహిత సేవాసమితి వ్యవస్థాపకుడు, కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పది నెలల కిందట ఈ పథకాన్ని, అప్పటి మంత్రివర్గంలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మంత్రిగా ఉండిన, సిటీ శాసన సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ప్రారంభించారన్నారు. ప్రతి నెల 50 వేల రూపాయలు విలువ చేసే మందులను ఈ పథకం కింద అందిస్తున్నామని, పేదల ఆరోగ్యం కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టామని, ఇప్పటి వరకు ఈ పథకానికి దాతలు అనేకమంది సహాయ సహకారం అందిస్తున్నా రంటూ వారికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. మరింతగా దాత లు ముందుకు వచ్చి ఈ మంచి కార్యక్రమానికి తమవంతు చేయూతను అందించాలని కోరారు.

నేడు టీడీపీ మండల సమావేశం

విశాలాంధ్ర- ఉదయగిరి: ఉదయగిరి మండల టీడీపీ సర్వసభ్య సమావేశం సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు చంచల బాబు యాదవ్ అతిథి గృహంలో నిర్వహిస్తామని మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి బొల్లినేని వెంకట రామారావు మాజీ జెడ్పీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పి చంచల బాబు యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరు కావాలని కోరారు.

కామాక్షితాయి సేవలో రాజ్యసభ సభ్యుడు సతీమణి

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం: రాజ్యసభ సభ్యుడు వేనుంబాక విజయసాయి రెడ్డి సతీమణి సునందారెడ్డి, వారి కుమార్తె నేహా ఆదివారం మనుమడు మనుమరాళ్లకు తలనీలాలు తీయించి శ్రీవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయు డు దంపతులు దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ డబ్బుగుంట వెంకటేశ్వర్లు అతిథులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి, శ్రీ మల్లికార్జున స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు, శ్రీ కామాక్షితాయి అమ్మవారికి నవావరణ పూజలు, నవగ్రహ శాంతి పూజలు చేయించారు. తదుపరి శ్రీవార్ల నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. దేవస్థాన చైర్మన్, కార్యనిర్వహణాధికారి, అతిథులకు అమ్మవారికి అలంకరించిన వస్త్రములు బహుకరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు. నిత్య అన్నదానంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలక మండలి సభ్యులు టి నందకుమార్, జీ రఘురామయ్య, ఏం శివకుమార్, గుంటూరు కామేశ్వరి పాల్గొన్నారు. రాంప్రసాద్ రెడ్డి దంపతులు, గూడూరు ఆర్‌డిఓ కిరణ్ కుమార్, తదితరులు శ్రీవార్లను దర్శించుకున్నారు.

మహా దీపోత్సవంను విజయవంతం చేయాలి

ప్రముఖ సినీ నటుడు తనికెళ్ల భరణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని గణేష్ నిమజ్జనం ఘాట్ వద్ద సింహపురి కార్తీక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహకారంతో సోమవారం నిర్వహిస్తున్న మహాదీపోత్సవ కార్యక్రమంలో వేలాదిగా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ప్రముఖ సినీ నటుడు రచయిత తనికెళ్ల భరణి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన నెల్లూరులో మాట్లాడుతూ ఆధ్యాత్మికతను పెంపొందించేలా నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఇక్కడ ప్రతిష్టించే శివుడ్ని దర్శించుకొని ఆ భగవంతుని కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమానికి తాను కూడా హాజరు కావలసి ఉందని కొన్ని వ్యక్తిగత పనుల వల్ల నెల్లూరు నుంచి వెళుతున్నానని ఆయన తెలిపారు.

చిన్న పిల్లల కిడ్నాప్ ముఠా సంచార ప్రచారం నమ్మొద్దు: సీఐ

విశాలాంధ్ర- రాపూరు: అనెక ప్రదే శాలలో చిన్నపిల్లలను కిడ్నాప్ చేసే ముఠా సంచరిస్తోందన్న వదంతులు విపరీతంగా ప్రచారం కావడంతో ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారనే ప్రచారం వదంతులు మాత్రమే అని నమ్మవద్దని రాపూరు సీఐ నాగ మల్లేశ్వర రావు తెలిపారు. ఆదివారం ఆయన మీడియా, యు ట్యూబ్ చానల్స్ వారికి ఎస్పి ఆదేశాలకు వివరించారు. పిల్లలను ఎత్తుకెళ్లే ముఠా ప్రచారం మాత్రమేనని అవాస్తవమని ఆధారాలు ఏమీ లేవని, అప్రమత్తంగా వుండడం మంచిదేనని వీడియోలు, ఇచ్చె స్టేట్ మెంట్లు మీడియా, యుట్యూబ్, సోషల్ మీడియాలలో రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. పోలీసులను సం ప్రదించి వాస్తవమా? అవాస్తవమా? అని నిర్ధారణతో ప్రసారం చేయడం వల్ల ప్రజలు భయ భ్రాంతులకు గురి కాకుండా వుంటారని ప్రతి గ్రామంలో మహిళా పోలీసులు,ఎస్ఐ,సి ఐ ఫోన్ నెంబర్స్ ప్రతి గ్రామంలోన వుందని మీ ప్రాంతంలో నూతన వ్యక్తులు సంచరిస్తున్న పోలీస్ స్టేషన్ కు తెలపాలన్నారు. మీడియా సోషల్ మీడియా, యుట్యూబ్ చానల్స్ ప్రతినిధులకు, వీడియో ఇచ్చిన స్టేట్ మెంట్లు వచ్చినప్పుడు పోలీస్టేషనలో విచారించి ప్రసారం చేయడం వల్ల ప్రజలు భయాందోళనలు, ఆందోళనలు చెందకుండా వుంటారని రాపూరు సీఐ నాగ మల్లేశ్వరరావు తెలిపారు.

వైసీపీ నాయకుల సంబరాలు

విశాలాంధ్ర- ఉదయగిరి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు ప్రారంభించిన ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్లు ఆదివారంతో పూర్తి కావడంతో స్థానిక వైసిపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో కేకును కట్ చేసి అభిమానులకు కార్య కర్తలకు మంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివరించారు. స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ప్రజలకు ప్రతినిత్యం తోడు ఉండి అనేక సమస్యలు తీరుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాసరిపల్లి సర్పంచ్ షేక్ గౌస్ ముదిన్ ఉదయగిరి ఉపసర్పంచ్ షేక్ ముత్తూజ హుస్సేన్ వార్డ్ మెంబర్ ఉప్పుటూరి శీను, చోటా గడాల్సి ఎస్థాని, సుభాని, లాడెన్, సర్దార్ , పెంచలయ్య, పెద్ద వెంకటయ్య, షేక్ ఎస్థాన్, జయరాజ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అప్పటి ప్రతి పక్షం లో ఉండి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర నేటికి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జననేత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కి జేజేలు పలుకుతూ ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డీ సూచనల మేరకు మర్రిపాడు మండలం నందవరం లో మాజీ ఎంపీపీ కొనంగి శ్రీనివాసులు నాయుడు దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పాదయాత్రలో ప్రజలతో మమేకమై, ప్రజల కష్టాలు కళ్లారా చూసి, ప్రజా అవసరాలు మేనిఫెస్టోగా మలచి, ఇచ్చిన ప్రతి హామీని అధికారం లోకి వచ్చిన వెంటనే అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. అమలు చేసిన పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల మనసుల్ని గెలుచు కొని ప్రతి పేదవారి గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రామ్మోహన్, వైసీపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరంను ప్రారంభించిన వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు మండలం, మహిమలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో భాను, రామకృష్ణన్, దా చిత్ర, వెంకట్రామన్, వారి కుటుంబ సభ్యుల సహకారంతో శంకర నేత్రాలయం కంటి వైద్యశాల, చెన్నై ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరంలో పాల్గొని సంచార కంటి శస్త్రచికిత్స యూనిట్లను వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ శ్రీనివాస్ ప్రారంభించారు. కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు, శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి, రక్షణ శాఖ సలహాదారులు డా. జి. సతీష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తిరుపతి ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ , ఎస్. వి యూనివర్సిటీ ప్రొఫెసర్ రామిరెడ్డి, శంకర నేత్రాలయం వైద్యశాల, చెన్నై ప్రతినిధులు డా. అరుణ్ కుమార్, ఆత్మకూరు ఆర్.డి.ఓ కరుణకుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య, ఆత్మకూరు మునిసిపల్ కమిషనర్ రమేష్ కుమార్, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఉషారాణి పాల్గొన్నారు.

జర్నలిస్టుల హెల్త్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి

- అక్రిడిటేషన్ ఉన్న ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డు
- రాయితీలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన మెడి కవర్ హాస్పిటల్
- ఓపి ఉచితం, అన్ని రకాల పరీక్షలపై 50 శాతం రాయితీ, సంవత్సరానికి ఒకసారి హోల్ బాడీ చెకప్ ఉచితం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లాలో అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు మెడికవర్ యాజమాన్యం ఆరోగ్యపరంగా పలు రాయితీలను ప్రకటించింది. ఇటీవల నెల్లూరు ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన హెల్త్ క్యాంప్ అనంతరం మెడి కవర్ హాస్పిటల్ యాజమాన్యం కొన్ని హామీలు ఇచ్చింది. ఆ హామీల మేరకు కొన్ని నిర్ణయాలు ప్రకటించారు. అక్రిడేషన్ ఉన్న ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డును అందించ నున్నారు. దీనికి సంబంధించి జర్నలిస్టులు వెంటనే వారు వారి కుటుంబ సభ్యుల ఫోటోలను రెండు స్థానిక ప్రెస్ క్లబ్ లో అందజేయాల్సి ఉంటుంది. హెల్త్ కార్డ్ కు ఎటువంటి రుసుము లేదు. హెల్త్ కార్డు పొందిన ప్రతి జర్నలిస్టు, వారి కుటుంబ సభ్యులకు ఓపీని అన్ని రకాల పరీక్షలపై 50 శాతం రాయితీనిచ్చారు. సంవత్సరానికి ఒకసారి హెూల్ బాడీ చెకప్ ను ఉచితంగా అంది స్తామని హాస్పిటల్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. జర్నలిస్టులు వెంటనే రెండు ఫోటోలు, అక్రిడేషన్ కార్డు జిరాక్స్ ను నెల్లూరు ప్రెస్ క్లబ్ లో అందజేయాల్సి ఉంటుందని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు వల్లూరు వెంకటేశ్వర్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9440096103 ను సంప్రదించవచ్చు.

నేడు వైభవంగా కార్తీక దీపోత్సవం: ఎమ్మెల్యే

- నిరంతరం ఏర్పాట్లు పరిశీలన
- ప్రతి డివిజన్ కు బస్సుల ఏర్పాటు..భారీగా ఖర్చు
- ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాక
- దేశంలోని 12 పవిత్ర పుష్కర జీవనదుల జలాలతో భక్తులకు సంప్రోక్షణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గణేష్ ఘాట్లో నేటి నుంచి జరగ బోవు కార్తీక దీపోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా సింహపురి కార్తీక దీపోత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్వర్ణ భారత్ ట్రస్ట్ చైర్మెన్ దీపా వెంకట్ సహకారం తో నెల్లూరు నగరం లోని ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి గుడి దగ్గరలోని గణేష్ ఘాట్లో అత్యంత వైభవంగా జరపబోవు కార్తీక దీప మహెూత్సవానికి పూర్తి సహకారం అందిస్తూ, కార్యక్రమానికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. కార్తీక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు పలు ఆధ్యాత్మిక కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గణేష్ ఘాట్ వద్ద ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కార్తీక మహా దీపోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరగబోతోందని ఈ కార్యక్రమంలో ఉదయం ఐదు గంటలకు గోపూజ మహాన్యాస పారాయణం శివాభిషేకం రుద్రహెూమం, ప్రసాద వితరణ జరుగుతాయనన్నారు. శివ పార్వతుల కళ్యాణం తో పాటు శివునికి ప్రత్యేక పూజలు ఉంటా యన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుండి వేద మంత్రోచ్చారణలతో ,మంగళ వాయిద్యాలతో ,కోలాటాల కోలా హలం మధ్య 1008 మంది మహిళలతో కార్తీక దీపోత్సవ విశిష్ట శోభాయాత్ర జరుగుతుందన్నారు. ఆరు గంటలకు హరిద్వార్ నుండి ప్రత్యేకంగా వచ్చిన పండితులతో గంగా హారతి, 12 పుష్కర పవిత్ర జీవనదీ జలాలతో భక్తులకు ప్రోక్షణ... ధవళ శంకదా రులచే శంఖానాధం, గరికపాటి నరసింహారావు చే ప్రవచనాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మాజీ చైర్మన్ గంద్ర సతీష్ రెడ్డి స్వర్ణభారత్ ట్రస్ట్ చైర్మన్ దీపా వెంకట్ లు హాజరవుతారని, ఈ దీపోత్సవ కార్యక్రమానికి సహకారాన్ని అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ నేడు జరిగే దీపోత్సవ కార్యక్రమానికి భక్తులు విశేష సంఖ్యలో పాల్గొనాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి కోరారు.

CHANGE OF NAME

I, Gadam Setty Sandya Lakshmi W/o Gadamsetty Kondaiah (Old Name) Bearing Passport No. K4737791, resident of D.No.10-503,Kattempudi Vari Street,Santhapet,Nellore,SPSR Nellore Dt.(A.P) Shall henceforth be known as
GADAMSETTY SANDHYA LAKSHMI
W/o GADAM SETTY KONDAIAH
(New Name)

CHANGE OF NAME

I, Koppavarapu Venkata Sai Subrahmany Girish(Old Name) Bearing Passport No. **K4750105,** resident of D.No.12/450/4, Flat No.103, Narayana Rao Pet,Beside Gupta Park,Nellore,SPSR Nellore Dist., (A.P) Shall henceforth be known as
KOPPAVARAPU SAI GIRISH
S/o KOPPAVARAPU VENKATA SUBBA RAO
(New Name)

CHANGE OF NAME

I, SARABU VENKATANAGA KRISHNA SAI SANDIP (Old Name) Bearing Passport No. **J2836997** resident of D.No.6-1-12,Near Thavva Rangaiah Kalyana Mandapam,Prakash Nagar, Nellore,SPSR Nellore Dt.(A.P) Shall henceforth be known as
SARABU VENKATA SUNDEEP
S/o SARABU VENKATA SREENIVASULU
(New Name)